ప్రజాజ్యోతి
నిజామాబాద్ కామారెడ్డి
గురువారం | 27 | మార్చి | 2025 | పేజీలు: 3



జాతీయ మానవ హక్కుల కమిటీ
నియామక పత్రాలు అందజేత

2

## అర్హులైన నిరుపేద లబ్ధిదారుల ఇందిరమ్మ ఇండ్ల

# నిర్మాణాలకు మార్కవుట్ ఇవ్వాలి

### జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్



కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి మార్చి 26. బుధవారం కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో గృహ నిర్మాణం, పంచాయతీ రాజ్, విద్యుత్, గ్రామీణాభివృద్ధి శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, గ్రామాలలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు అర్హులైన నిరుపేద లబ్ధిదారుల జాబితాల ప్రతిపాదనల మేరకు మంజూరు ఉత్తర్వులు జారీచేయడం జరిగిందని, అట్టి నిర్మాణాలకు సిద్ధంగా ఉన్న లబ్ధిదారులకు మార్క్ అవుట్ ఇవ్వాలని ఆదేశించడం జరిగిందని తెలిపారు. ఇండ్ల నిర్మాణాలను త్వరగా చేపట్టాలని, బేస్ మెట్ వరకు ఇంటి నిర్మాణాలు జరిగిన వాటి వివరాలు యాప్ లో అప్ లోడ్ చేయాలని, అట్టి వాటికి ప్రభుత్వం నుండి లక్ష రూపాయలు మొదటి విడతలో ప్రభుత్వం నుండి నిధులు లబ్ధిదారునికి విడుదల చేయడం జరుగుతుందని తెలిపారు. ఇంక ప్రారంభించని ఇండ్లను త్వరగా నిర్మాణాలు చేపట్టాలని తెలిపారు. లబ్ధిదారులను నిర్మాణాలకు

..మిగతా 2లో



## మాల్ ప్రాక్టీస్‌కు తావివ్వకుండా పదవతరగతి పరీక్షలు ప్రశాంతంగా నిర్వహించాల

### జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి మార్చి 26.** బుధవారం పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల దేవుని పల్లి కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా పలు తరగతి గదులను, చీఫ్ సూపరింటెండెంట్ గదులను పరిశీలించారు. అనంతరం చీఫ్ సూపరింటెండెంట్, డిపార్టుమెంటు అధికారులతో మాట్లాడుతూ, పరీక్ష సమయానికి ముందే విద్యార్థులను నిశిత పరిశీలన చేసి కేంద్రం లోనికి పంపించాలని, మాల్ ప్రాక్టీస్ కు పాల్పడకుండా పరిశీలించాలని తెలిపారు. కేంద్రంలో త్రాగునీరు, టాయిలెట్స్, మెడికల్ సదుపాయాలు, రవాణా వంటి వాటిని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో చీఫ్ సూపరింటెండెంట్ వెంకటరమణ, డిపార్టుమెంటు అధికారిని మేరీ వర్ధనం, కామారెడ్డి తహసీల్దార్ జనార్ధన్, తదితరులు పాల్గొన్నారు.

## రెంజల్, నీలా సొసైటీలో

# మహా జనసభ




**రెంజల్,మార్చ్ 26(ప్రజాజ్యోతి):** రెంజల్ మండల కేంద్రంలోని నీలా, రెంజల్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆవరణలో బుధవారం రోజున సొసైటీ చైర్మన్ ల అధ్యక్షతన సర్వ సభ్య సమావేశం నిర్వహించారు.ఈ సర్వసభ్య సమావేశంలో జమ, ఖర్చులపై చర్చ కొనసాగింది. సొసైటీ ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని పలువురు రైతులు సభ దృష్టికి తీసుకువచ్చారు. స్పందించిన అధ్యక్షులు వీలైనంత త్వరగా ప్రభుత్వ వారి ధాన్య కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులందరూ ప్రభుత్వం ఏర్పాటు

..మిగతా 2లో



# రెంజల్, నీలా సోసైటీలో మహా జనసభ

**మొదటి పేజీ తరువాయి...**

చేసినటువంటి వరి ధాన్యం కొనుగోలు కేంద్రంలోని ధాన్యాన్ని విక్రహించి లాభాలు పొందాలని తెలియజేశారు. అలాగే దళారులను నమ్మి మోసపోవద్దని సభాపరంగా తెలియజేసారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్లు మీర్జా ఇమ్రాన్ బేగ్, మరియు మొయినుద్దీన్,ప్రశాంత్, షేక్ ఆఫీస్, చిన్న సాయిలు,ఆకాష్, లాయక్,అంజూమ్ సుల్తానా,అబ్బన్ బేగ్, రాందాస్,అగ్గు నారాయణ, బోడోళ్ల సాయిలు, సుధాకర్,కాదర్ పాషా, సావిత్రి, చంద్రకళ,రాము, రైతులు తదితరులు పాల్గొన్నారు.



# జాతీయ మానవ హక్కుల కమిటీ

## నియామక పత్రాలు అందజేత

రామారెడ్డి మార్చ్ 26 (ప్రజా జ్యోతి) జాతీయ మానవ హక్కుల కమిటీ నేషనల్ చైర్మన్ మమ్మద్ యాసిన్, తెలంగాణ రాష్ట్ర చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి ఆదేశానుసారంగా కామారెడ్డి జిల్లా చైర్మన్ మర్రి మహిపాల్ జనరల్ సెక్రెటరీ విజయ భాస్కర్ రావు కన్వీనర్ రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో జిల్లా కమిటీ మెంబర్స్ కి ఎన్ హెచ్ ఆర్ సి నియామక పత్రాలు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా జనరల్ సెక్రెటరీ భాస్కర్ మాట్లాడుతూ మీడియా కన్వీనర్ గా సంకి నారాయణ, మహిళా కన్వీనర్ గా తేజశ్రీ జాయింట్ సెక్రెటరీగా కటికం రాజారెడ్డి లింగంపేట్ మండల చైర్మన్ గా సుభాష్ బీర్కూరు మండల చైర్మన్ గా సాయి కళ్యాణ్, నియమిస్తూ నియామక పత్రాలు జనరల్ సెక్రెటరీ విజయ భాస్కర్ రావు చేతుల మీదుగా అందించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్ హెచ్ జిల్లా కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# అర్హులైన నిరుపేద లబ్ధిదారుల ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు మార్కవుట్ ఇవ్వాలి

**మొదటి పేజీ తరువాయి...**

ప్రోత్సహించాలని సూచించారు. ఇందిరమ్మ డేమో ఇళ్లను త్వరగా నిర్మాణాలు పూర్తిచేయాలని తెలిపారు. మండలాల వారీగా ఇంటి నిర్మాణాలపై పంచయటీకార్యదర్శులు, ఎంపీడీఓ లతో సమీక్షించారు. రెండు పడక గదుల నిర్మాణాల కాలనీల్లో నీటి సరఫరా, విద్యుత్ సరఫరా వంటి మౌలిక సదుపాయాలు కల్పించాలని, ఆయా పనులు త్వరగా పూర్తిచేయాలని అన్నారు. ఈ సమావేశంలో జడ్పీ సీఈవో చందర్, హౌసింగ్ పి.డి. విజయపల్ రెడ్డి, విద్యుత్ శాఖ ఎస్ఈ శ్రావణ్ కుమార్, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి సురేందర్, పంచాయతీ రాజ్ ఈఈ దుర్గా ప్రసాద్, ఆంజనేయులు, మిషన్ భగీరథ ఇంజనీర్లు, డిప్యూటీ ఈ ఈ లు, ఎంపీడీఓ లు, తదితరులు పాల్గొన్నారు.

# లిబరేషన్ టైగర్ కామ్రేడ్ కుంజ రాము!

## మార్చి 27 కామ్రేడ్ కుంజ రాము 20వ వర్ధంతి..!

### గుమ్మడి లక్ష్మీనారాయణ, సామాజిక రచయిత..!

**రామారెడ్డి మార్చ్ 26 (ప్రజా జ్యోతి)** ఆదివాసీ సమాజం అభివృద్ధికి ఆమడ దూరంలో ఉండడానికి పాలకులు, ప్రభుత్వ విధానాలే కారణమని ఏజెన్సీ షెడ్యూల్డ్ ప్రాంతాలు, సామాజికంగా, రాజకీయంగా, ఆర్థికంగా తమను తామే పరిపాలించుకోడానికి, స్వేచ్ఛా, స్వాతంత్ర్యాలు లభించాలంటే ప్రజా ఉద్యమాలు పరిష్కారం చూపునని, స్వయం పాలన ఉద్యమాలను నమ్మిన విప్లవోద్యమ వీరుడు కుంజ రాము. ప్రత్యామ్నాయంగా కుమరంభీమ్ తరహా ఆదివాసీ గెరిల్లా పోరాటాలు తక్షణావసరమని ఎలుగెత్తి చాటిన ఆదివాసీ విప్లవోద్యమ నాయకుడు కుంజ రాము.

**అవిభక్త వరంగల్ జిల్లా పాఖాల కొత్తగూడెం..!**

మండలంలోని మోకాళ్లపల్లి అనే గిరిజన గూడెంలో కోయతెగ నిరుపేద కుటుంబంలో కుంజ కన్నయ్య, లచ్చుమ్మ దంపతులకు రాము జన్మించాడు. సమాజంలో అల్పాసంఖ్యాకులైన నిరుపేదలు, ఆదివాసీలపై కొనసాగుతున్న దోపిడీ, అణచివేతలను అంతం చేసేందుకు 15 ఏళ్ల వయస్సులోనే విప్లవోద్యమ బాటలో నడిచాడు. అడవి తల్లి బడిలోనే అక్షరాభ్యాసం నేర్చిన ఏకైక ఆదివాసీ విప్లవ విద్యార్థి. 35 ఏళ్ల పాటు సాగిన తన అజ్ఞాత ఉద్యమ జీవితంలో ప్రజాస్వామ్య, సామాజిక మార్పు కోసం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో అనేక ఉద్యమాల రూపకల్పనలో క్రియాశీల పాత్ర పోషించాడు.

**మూడు తరాలుగా సాగుతున్న విప్లవోద్యమంలో...!**

నూతన ప్రజాస్వామిక విప్లవం కోసం పోరాడిన ఆదివాసీ ముద్దుబిడ్డ.ఉమ్మడి విప్లవ పార్టీలో మార్క్సిజం, లెనినిజం, మావో ఆలోచనలను ఆకళింపు చేసుకొని ' జనశక్తి' పార్టీలో తిరుగులేని విప్లవ నాయకుడిగా ఎదుగుతున్న తరుణంలోనే సహచర నాయకురాలు అయిన ధనుసరి అనసూయను వివాహం చేసుకున్నారు. తదుపరి ఆమె దళ నాయకురాలు సీతక్కగా ఎదిగింది. జనశక్తి పార్టీలో ఏర్పడ్డ చీలికల్లో భాగంగా సిపిఎస్ రాష్ట్ర కార్యదర్శిగా కొనసాగుతుండగానే అరెస్టు కాబడి జైలు జీవితం గడిపిన సమరశీలి రాము. శ్రామికుల, రైతుకూలీల న్యాయ పోరాటాన్ని నడిపించి,



**నవ సమాజ స్థాపన కోసం..!**

భావసారూప్యత గల ఉద్యమ శక్తులను సమీకరించారు. రాజ్యాధికారం సాధించాలంటే అణగారిన వర్గాల పోరాటాలు ప్రధాన భూమిక పోషించాలని భావించి, వివిధ సామాజిక కుల సంఘాలైన తుడుం దెబ్బ, మాదిగ దండోరా, డోలి దెబ్బ, మోకు దెబ్బ, పూసల కేక లాంటి అనేక కుల సంఘాలను సంఘటిత పర్చిన ఆదివాసీ యోధుడు. తన 36 ఏళ్ల అజ్ఞాత జీవితంలో రాము ఆదివాసీ సమాజానికి స్వయంపాలన రావడం అసాధ్యమని ఆదివాసీ ఉద్యమ కెరటాలైన రాంజీ గోండు, కుమ్రంభీం, సోయం గంగులు లాంటి వీర యోధుల పోరాటాన్ని స్ఫూర్తిగా తీసుకొని, ఆదివాసీల జీవన నినాదమైన 'జల్ – జంగల్ – జమీన్' కోసం, 'మా ఊళ్లో మా రాజ్యం' అనే స్వయం పాలన కాంక్షతో పోరాడారు.భారత రాజ్యాంగం కల్పించిన 5వ షెడ్యూల్ భూభాగమంతా స్వయం పాలన కింద ఉండాల్సింది. జాతి మనుగడ, అస్తిత్వ పరిరక్షణకై ఆదివాసీ ప్రజా ఉద్యమాలే కాకుండా సాయుధ గెరిల్లా తరహా పోరాటమే శరణ్యమని భావించిన రాము 2004, సెప్టెంబర్ 30న 'ఆదివాసీ లిబరేషన్ టైగర్స్' (ఎఎల్టీ)ని స్థాపించాడు. అనేక సామాజిక

**అసమానతలపై పోరాడుతు...!**

కామ్రేడ్ మారోజు వీరన్నతో సమకాలికంగా రాము పని చేశారు. అదిలాబాద్ నుండి శ్రీకాకుళం వరకు గల షెడ్యూల్డ్ ప్రాంతాలను ఐక్యం చేస్తూ ప్రత్యేక పరిపాలన విధానాన్ని పాలనను అదివాసీలకే లభించాలని తద్వారా అదివాసీ సమాజం విద్య, ఉద్యోగ, రాజీకయ, ఆర్థిక రంగాల యందు పురోగతి సాధించగలదని అందుకు అదివాసీ యువత నిర్విరామంగా పోరాటం చేయడం కోసమే ఆదివాసీ లిబరేషన్ టైగర్ ( ఏ ఎల్టీ ) ఆవిర్భవించిందని ప్రచారం చేశారు. యువతతను సమీకరించి ఉద్యమిస్తున్న తరుణంలో ఏఎల్టీ బలపడితే షెడ్యూల్డ్ ప్రాంతాలపై తమ ఆధిపత్యం చెల్లదని రాజ్యం రాముపై నిఘా పెంచింది. ఏజెన్సీ ప్రాంతాలలో గల వనరులు – కొండ చీపుర్లు, వెదు- రుబొంగులు మొదలుకొని ఇసుక వరకు బాక్సైట్, మంగనీసు, ఇనుప ఖనిజాల సంపదను కొల్లగొట్టడం వీలుపడదని గ్రహించిన ప్రభుత్వం ఆదివాసీ లిబరేషన్ టైగర్ దళాన్ని మట్టు బెట్టాలని తలచింది. 2005 మార్చి 27న వరంగల్.

**ఖమ్మం జిల్లా సరిహద్దు ప్రాంతంలో..!**

కంబాలపల్లి ఎర్రమ్మ గుట్టలపై సమావేశమై ఉన్న కామ్రేడ్ రాము ఎన్ కౌంటర్ లో అసువులు బాశాడు. లిబరేషన్ టైగర్ గా మెదిలిన రాము ప్రజల గుండెల్లో ధ్రువతారగా మిగిలాడు.



# ఘనంగా పదవి విరమణ సన్మాన కార్యక్రమం




**ఎల్లారెడ్డి మార్చి 26 (ప్రజా జ్యోతి )** ఎల్లారెడ్డి మండల విద్య శాఖ అధికారిక విధులు నిర్వహిస్తున్న వెంకటేశం ఈ నెల 30 నాడు ఉద్యోగ పదవి విరమణ చేస్తున్న సందర్భంగా బుధవారం మండలంలోని ముత్యపు రాఘవులు ఫంక్షన్ హాల్ లో సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశ కార్యక్రమంలో అతిథులుగా జిల్లా విద్య శాఖ అధికారి రాజు, ఎల్లారెడ్డి అర్డీఓ మన్నే ప్రభాకర్, మండల అదికారులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలు చేసి అలరించారు. అదేవిధంగా పలువురు జిల్లా విద్యాశాఖ అధికారి రాజు మాట్లాడుతూ ఈ నెలలో ఉద్యోగ పదవీ విరమణ చేస్తున్న ఎల్లారెడ్డి ఎంఈఓ వెంకటేశం చాలా కాలం పాటు వివిధ పాఠశాలలో పని చేస్తూ, ఎల్లారెడ్డి ఎంఈఓ గా విధులు నిర్వహిస్తూ విద్యార్థులకు చేసిన సేవల గురించి కొనియాడారు. ప్రభుత్వ ఉద్యోగం చేసిన వారికి ఉద్యోగ విరణమ తప్పదని తెలిపారు. వచ్చిన అతిథులుశాలువ పులమాలతో ఘనగ సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లావిద్య శాఖ అధికారి రాజు, ఆర్డీఓ మన్నె ప్రభాకర్, పిఆర్టియూ నాయకలు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# రామలక్ష్మణ పల్లి గ్రామంలో విద్యుత్ సబ్ స్టేషన్‌ను నిర్లక్ష్యంగా వదిలేసిన విద్యుత్ అధికారులు

**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి (గాంధారి) మార్చి 26.** గాంధారి మండలం లో రామలక్ష్మణ పల్లి గ్రామంలో విద్యుత్ సబ్ స్టేషన్ ని నిర్లక్ష్యంగా వదిలేసి విధులు నిర్వహిస్తున్న అధికారులు సబ్ స్టేషన్ ను గాలికి వదిలేసి తమ సొంత కార్యకలాపాలు చేసుకుంటున్నారని ఒకవైపు భూగర్భ జలాలు తగ్గి పంటలు పండడమే గగనంగా మారింది అటువంటి సమయంలో గంటలు గంటలు గా విద్యుత్ సరఫరా నిలిపివేసి తమ సొంత కార్యకలాపాలు కొనసాగించుకుంటున్నారని రామలక్ష్మణ పల్లి గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు ఆరుగాలం పండించిన పంట చేతికి వచ్చే సమయంలో విద్యుత్ సరఫరా నిలిచిపోతుందని ఇలాగైతే తమ పంటలు చేతికి అందడం కష్టమని రైతులు భావిస్తున్నారు భూగర్భ జలాలు తగ్గి మోటార్ బావులు నీరు కొంచెం కొంచెంగా పోస్తున్నాయని ఆ నీరును దగ్గరుండి పొలానికి అందిస్తున్నామని రైతులు అంటున్నారు కానీ గంటలు గంటలు కరెంటు అంతరాయం ఏర్పడి సబ్ స్టేషన్ కి ఫోన్ చేసిన విద్యుత్ అధికారులు ఫోన్ లిఫ్ట్ చేయడం లేదని తీరా సబ్ స్టేషన్ కి వెళ్లి చూస్తే అక్కడ ఎవ్వరు లేరని రైతులు ఆగ్రహం చెందుతున్నారు ఇకనైనా అధికారులు చొరవ తీసుకొని తగు చర్య తీసుకుని రైతులకు సకాలంలో విద్యుత్ సరఫరా చేయాలని రైతులు కోరుకుంటున్నారు.








## పాస్టర్ ప్రవీణ్ పగడాల అకాల మరణంపై అనుమానాలను నివృత్తి చేయాలి

**రామారెడ్డి మార్చ్ 26 (ప్రజా జ్యోతి)** కామారెడ్డి రిజినల్ పాస్టర్స్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో పాస్టర్ ప్రవీణ్ పగడాల క్రైస్తవ నాయకుల అకాల మరణం పై ఉన్న పలు అనుమానాలను నివృత్తి చేసి క్రైస్తవ సమాజానికి తెలియపర్చాలని పాస్టర్స్ అసోసియేషన్ డిమాండ్ చేశారు.వారు మాట్లాడుతూ రోడ్డు యాక్సిడెంట్స్ అనుమానాల పై పోలీసులు సమగ్ర విచారణ జరిపి న్యాయం చేయాలని,అది రోడ్డు ప్రమాదమా..? హత్యా..? సమాజానికి తెలియపర్చాలని డిమాండ్ చేశారు.క్రైస్తవ సమాజం కొరకు అలుపెరుగని పోరాటం చేసిన దైవజనుడని,వారి మరణ వార్త రెండు తెలుగు రాష్ట్రాలలో క్రైస్తవ సమాజానికి తీరని లోటని సేవకుల పక్షమున తన వాక్చాతుర్యంతో డిబేట్ చేసిన గొప్ప నాయకుడిని కోల్పోయిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు.అతని కుటుంబానికి న్యాయం చేయాలని విజ్ఞప్తి చేస్తున్నమన్నారు. సమాజంలో మైనార్టీలపై, దళిత బహుజనులపై, ఆదివాసీ గిరిజనులపై ఎక్కడ అఘాయిత్యాలు జరిగిన సహించేది లేదని వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో రిజినల్ పాస్టర్ అసోసియేషన్ అధ్యక్షుడు పాస్టర్ కృపాకర్, ఉపాధ్యక్షుడు పాస్టర్ పీటర్ నాయక్, కార్యదర్శి పాస్టర్ స్టీవెన్ రమేష్,ఉప కార్యదర్శి పాస్టర్ పులి జోసెఫ్, కమిటీ సభ్యులు పాస్టర్ రత్నాకర్, పాస్టర్ మోజెస్ మనోహర్, రెవరెండ్ ప్రకాశ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.





## నల్ల పోచమ్మ ఆలయం వద్ద హైమాస్ లైట్ల ఏర్పాటు

**నాగిరెడ్డిపేట్,మార్చి27( ప్రజాజ్యోతి):** ఉగాది పర్వదినంను పురస్కరించుకొని మండల కేంద్రంలో గల నల్ల పోచమ్మ ఆలయం వద్ద జరుగు ఉత్సవాల వెలుతురు కోసం హైమస్ లైట్లు ఏర్పాటుకు ఆలయ కమిటీ సభ్యులు బుధవారం ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావును సంప్రదించగా తక్షణమే స్పందించిన ఎమ్మెల్యే ఉత్సవాలకు వచ్చే భక్తుల సౌకర్యార్థం కొరకు ఆలయం ముందట హైమాస్ లైట్లను ఏర్పాటు చేసినట్లు స్థానిక నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు నర్సింహారెడ్డి,సభ్యులు జయరాజ్, కిరణ్, హన్మంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ గోపాల్ పేట్ గ్రామ అధ్యక్షులు శేఖర్,ఎల్లారెడ్డి నియోజకవర్గ యూత్ ఉపాధ్యక్షులు గులాం హుస్సేన్,మండల మైనారిటీ ప్రెసిడెంట్ ఇమాం,నాయకులు నర్సింహా రెడ్డి,ఫారుక్ సాబ్, షాహీద్ పాషా,సంతోష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## సమన్విత ఆసుపత్రికి వైద్య సేవలను నిలిపేయాలన్న హైకోర్టు




**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి మార్చి 26.** కామారెడ్డి పట్టణంలో గల సమన్విత హాస్పిటల్ నందు జరుగుతున్న అక్రమ కార్యకలాపాల గురించి వచ్చిన ఫిర్యాదుల మేరకు జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి కామారెడ్డి గత రెండు సంవత్సరాలుగా ఇట్టి ఆసుపత్రికి హెచ్చరికలు జారీ చేస్తున్నప్పటికీ ఆసుపత్రిలో అక్రమ కార్యకలాపాలు నిర్వహించడం ఆగలేదు మరియు ఇట్టి ఆసుపత్రిలో చాలా కాలం నుండి గర్భస్థ పిండ లింగ నిర్ధారణ పరీక్షలు విరివిగా జరుగుతున్నది అలాగే గర్భ విచ్చితి ప్రక్రియలు కూడా నిర్వహిస్తున్నారు. ఇట్టి విషయాన్ని గమనించిన జిల్లా వైద్య శాఖ అధికారులు ఎన్నోసార్లు నోటీసులు జారీ చేయడం జరిగింది. గతంలో కూడా ఇదే ఆసుపత్రి యాజమాన్యం కౌసల్య హాస్పిటల్ పేరుతో అక్రమ గర్భస్థ పిండ లింగ నిర్ధారణ పరీక్షలు గర్భవిచ్చితి ప్రక్రియలు స్కానింగ్ వంటి చట్ట వ్యతిరేక కార్యకలాపాలు నిర్వహించినందున డేకాయ్ అపరేష చేపట్టి కౌసల్య హాస్పిటల్ ను సీజ్ చేయడం జరిగింది.అయినప్పటికీ ఈ ఆసుపత్రి యాజమాన్యం తమ తీరు మార్చుకోకుండా అక్రమ సంపాదన మార్గం కు అలవాటు పడి ఇదే యాజమాన్యం కొత్తగా సమన్విత హాస్పిటల్ పేరుతో మరొక కొత్త ఆసుపత్రి ప్రారంభించింది ఇట్టి ఆసుపత్రిలో యదేచ్ఛగా స్కానింగులు చేస్తూ గర్భస్థ పిండ లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తూ గర్భవిచ్చితి ప్రక్రియలు అబార్షన్లు చేస్తున్నారు. అలాగే జూలై 2024 సంవత్సరంలో ఈ ఆసుపత్రి యాజమాన్యం ఒక ఆడ శిశు విక్రయం కేసులో కూడా పాలు పంచుకోవడం జరిగింది. ఇట్టి ఆసుపత్రి మేనేజ్ మెంట్ అయినటువంటి విట్ట%శీ% నడిపి సిద్ధిరాములు, మరియు డాక్టర్ విట్ట%శీ% ప్రవీణ్ కుమార్ ఇట్టి శిశువిక్రయం కేసులో పాల్పంచుకున్నందున వీరిపైన ఎఫ్.ఐ.ఆర్ .నంబర్ 420 /2024 ప్రకారం కామారెడ్డి పోలీస్ స్టేషన్లో కేసులు నమోదు చేయడం జరిగింది. ఐ. పి. సి సెక్షన్ 80, 81 మరియు పి. సి .పి .ఎన్ .డి .టి .యాక్ట్ (గర్భస్థ పిండ లింగ్ నిర్ధారణ పరీక్ష చట్టం )కింద చార్జ్ షీట్ దాఖలు చేయడం జరిగింది. ఇట్టి ఆడ శిశు విక్రయం కేసులో ఆసుపత్రి యాజమాన్యం పాల్గొనందున ఈ సమాన్విత హాస్పిటల్ ను జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారులు నోటీసులు ఇచ్చి సీజ్ చేయడం జరిగింది. కానీ ఆసుపత్రి యాజమాన్యం నోటీసు ఇచ్చిన తర్వాత తగినంత సమయం ఇవ్వకుండా ఆసుపత్రి సీజ్ చేయడం అన్యాయం అని హైకోర్టులో వైద్య శాఖ పైన కేసు వేయడం జరిగింది. హైకోర్టు వారు వైద్యశాఖ సీజు చేసిన తీరుకుగాను మధ్యంతర ఉత్తర్వులు ఇస్తూ స్టే ఆదేశాలు జారీ చేసింది మరియు జిల్లా వైద్య ఆరోగ్యశాఖకు తగిన నిబంధనల ప్రకారం శోకాజ్ నోటీసులు జారీ చేయాలని ఆదేశాలు ఇవ్వడం జరిగింది ఇట్టి ఆదేశాల ప్రకారం జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారులు గత ఆరు నెలల నుండి అన్ని రకాల ప్రయత్నాలు చేస్తూ అక్రమ కార్యకలాపాలు నిర్వహిస్తున్న సమన్విత హాస్పిటల్ పైన చట్టరీత్యా చర్యలు తీసుకోవడానికి అనేక రకాల ప్రక్రియలు చేపట్టడం జరిగింది. ఇదే క్రమంలో ఇట్టి హాస్పిటల్ యాజమాన్యం స్కానింగ్ మిషన్లు తీసుకుని గృహాలలో స్కానింగ్ చేయడానికి వెళుతున్న విషయాలు గుర్తించి గృహంలో ఉంచినటువంటి స్కానింగ్ మిషన్ ను మరియు వాహనం లో తీసుకునేళ్తున్న స్కానింగ్ మిషన్ ను రెడ్ హ్యాండెడ్ గా పట్టుకొని సీజ్ చేయడం జరిగింది. ఇట్టి స్కానింగ్ మిషన్లను సీజ్ చేసి ఈ స్కానింగ్ మెషిన్లు నిర్వహిస్తున్నటువంటి సమన్విత హాస్పిటల్ యాజమాన్యం పైన కామారెడ్డి జిల్లా కోర్టులో కేసు దాఖలు చేయడం జరిగింది. ఈ విధంగా సమన్విత హాస్పిటల్ పైన పి.సి.పి.ఎన్. డీ.టి.చట్టం మరియు క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్ ప్రకారం కేసులు నమోదు చేయడానికి జిల్లా వైద్య శాఖ నిర్విరామంగా శ్రమించి అనేక రకాల సాక్ష్యాలు సేకరించి కేసు ఫైలు చేయడం జరిగింది. ఈ సమన్విత హాస్పిటల్ యాజమాన్యం జిల్లా వైద్య శాఖ పైన హైకోర్టులో రిట్ పిటిషన్ వేసినందున ఆ రిట్ పిటిషన్ ను సవాలు చేస్తూ హైకోర్టులో వైద్య శాఖ కౌంటర్ అఫిడవిట్ దాఖలు చేయడం జరిగింది. గత ఆరు నెలల నుండి ఈ రిట్ పిటిషన్ పైన హైకోర్టులో విచారణ జరిగింది .వైద్యశాఖ తరపున జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు తగిన సాక్ష్యాలు కావలసిన డాక్యుమెంట్లు , ఆధారాలు సేకరించి పకడ్బందీగా కౌంటర్ అఫీడవిట్ హైకోర్టులో వేయడం జరిగింది. హైకోర్టు వారు జిల్లా వైద్యశాఖ వారు సమర్పించిన సాక్షాధారాలు మరియు షో కాజ్ నోటీస్ డాక్యుమెంట్లు ,ఇతర ఆధారాలు తీసుకుని మరియు సమన్విత ఆసుపత్రిలో జరుగుతున్నటువంటి అక్రమ కార్యకలాపాలు చట్ట విరుద్ధమైన చర్యలు భ్రూణ హత్యలు,గర్భస్థ పిండ లింగ నిర్ధారణ పరీక్షలు , ఆడ శిశు విక్రయం తదితర సంఘటనల వివరాలను సాక్షాధారాలతో హైకోర్టులో సమర్పించడం జరిగింది. ఇట్టి సాక్షాధారాలు సేకరించడానికి వైద్య శాఖ అధికారులు ఆరు నెలల నుండి రాత్రింబవళ్లు శ్రమించి పకడ్బందీ చర్యలతో తగిన డాక్యుమెంట్లు హైకోర్టులో సమర్పించి కౌంటర్ అఫిడవిట్ దాఖలు చేయడం వలన హైకోర్టు వారు నిజనిర్ధారణ చేసి మరియు ప్రజా శ్రేయస్సు దృష్ట్యా చాలా కాలంగా చట్ట విరుద్ధమైన అక్రమ కార్యకలాపాలు నిర్వహిస్తున్న సమన్విత ఆసుపత్రి సర్వీసులు కొనసాగడానికి వీలులేదని మరియు ఈ ఆసుపత్రిలో ఎలాంటి వైద్య సేవలు మరియు చికిత్సలు నిర్ధారణ పరీక్షలు స్కానింగ్ పరీక్షలు నిర్వహించడానికి వీలులేదని ఆదేశాలు జారీ చేయడం జరిగింది. హైకోర్టు ఆదేశాల మేరకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కామారెడ్డి వారు ఈరోజు సమన్విత ఆసుపత్రికి వెళ్లి హైకోర్టు ఆదేశాలను అమలు చేయడానికి తగిన ప్రొసీడింగ్స్ ఇవ్వడం జరిగింది. ఈ ప్రొసీడింగ్స్ పత్రాలను ఆసుపత్రి యాజమాన్యం తీసుకోవడానికి నిరాకరించడం జరిగింది. కనుక ఇట్టి కోర్టు ఆదేశాలను మరియు ప్రొసీడింగ్ పత్రాలను సమన్విత ఆసుపత్రి భవనం ద్వారాలకు అతికించడం జరిగింది. కామారెడ్డి జిల్లా ప్రజలకు మరియు వైద్యరంగంలో ఉన్నటువంటి వారికి అందరికీ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ తరపున తెలియజేయునది ఏమనగా హైకోర్టు వారి ఆదేశాల ప్రకారం ఇట్టి సమన్విత ఆసుపత్రి నందు ఎలాంటి సేవలు నిర్వహించడానికి వీలు లేదు కనుక ఈ సమన్విత ఆసుపత్రికి సేవల కోసం ప్రజలు వెళ్లకూడదు అని పత్రికాముఖంగా తెలియజేయుచున్నారు. మరియు ఇకముందు హైకోర్టు ఆదేశాలకు విరుద్ధంగా సమన్విత ఆసుపత్రి వారు ఏవైనా కార్యకలాపాలు నిర్వహిస్తే చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోబడతాయని అధికారులు హెచ్చరించడం జరిగింది. కనుక కామారెడ్డి జిల్లా ప్రజలు ఈ విషయాన్ని గమనించగలరని అధికారులు కోరుచున్నారు. ఈ సమన్విత ఆసుపత్రి యాజమాన్యం లో ఒకరైన డా.ప్రవీణ్ కుమార్ ను జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి రాష్ట్ర సంచాలకుల కార్యాలయానికి సరెండర్ చేయగా అతిడిని క్రమశిక్షణ చర్యల పైన కొమరం భీం అసిఫాబాద్ కు బదిలీ చేయడం జరిగింది. అని వైద్య శాఖ అధికారులు తెలిపారు.